WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ విలేకర్లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
గురువారం 19 సెప్టెంబర్ 2024
పేజీలు :8
హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం




# నిధుల్లేవ్..
# చదువులెట్ట ?

విద్యాసంవత్సరం మొదలై నాలుగు నెలలైనా అందని స్కూల్ గ్రాంట్

పేరుకే ప్రొసీడింగ్.. విడుదల కాని నిధులు

అప్పు చేసి స్టేషనరీ కొనుగోలు చేస్తున్న హెచ్ఎంలు, టీచర్లు

క్రీడల గ్రాంట్ పరిస్థితీ అంతే

విద్యారంగానికి పెద్దపీట వేస్తామని చెప్పున్నా కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో మాత్రం చిన్నచూపు చూస్తున్నది. విద్యాసంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా పాఠశాలల నిర్వహణకు నిధులు కేటాయించకపోవడం విస్మయం గొల్పుతున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాఠశాలల ప్రారంభం నాటికే నిర్వహణ నిధుల(కాంపోజిట్ గ్రాంట్)ను ఆయా పాఠశాలలకు రెండు విడుతల్లో విడుదల చేసేది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు నిధులు విడుదల చేయలేదు.

# చట్టం అధికార పార్టీకి చుట్టమా?

ఘర్షణలో గాయపడిన వారిపై కేసులా?
నిష్పక్షపాతంగా విచారణ జరపాలి
మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**న్యూశాయంపేట :** ఘర్షణలో గాయపడిన వారిపై కేసులు నమోదు చేయడం సబబు కాదని, చట్టం అధికార పార్టీకి చుట్టమా అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిలదీశారు. బుధవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. శాయంపేట మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో సోమవారం రాత్రి గణేశ్ శోభాయాత్రలో జరిగిన ఘర్షణలో గాయపడిన వారిపై, దాడి చేసి వారిపై కేసు నమోదు చేసి ఆపై కాంప్రమైజ్ అవండి అంటూ ఉచిత సలహా ఇవ్వడం గర్హనీయమన్నారు. పోలీసుల తీరుతో ప్రజలకు చట్టాలు, పోలీసులపై నమ్మకం లేకుండా చేస్తున్నాయన్నారు. పోలీసులు అధికార పార్టీ నాయకుల -మిగతా2లో

# నిధుల్లేవ్.. చదువులెట్ట ?

విద్యారంగానికి పెద్దపీట వేస్తామని చెప్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో మాత్రం చిన్నచూపు చూస్తున్నది. విద్యాసంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా పాఠశాలల నిర్వహణకు నిధులు కేటాయించకపోవడం విస్మయం గొల్పుతున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాఠశాలల ప్రారంభం నాటికే నిర్వహణ నిధుల(కాంపోజిట్ గ్రాంట్)ను ఆయా పాఠశాలలకు రెండు విడుతల్లో విడుదల చేసేది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు నిధులు విడుదల చేయలేదు. ఫలితంగా నిర్వహణ కష్టంగా మారుతున్నది. పాఠశాలలకు అవసరమైన రిజిస్టర్లు, రికార్డులు, చాక్‌పీసులు, ప్రయోగశాలల సామగ్రి, తదితర స్టేషనరీ సామగ్రిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అప్పు చేసి కొనాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతేగాక క్రీడల నిర్వహణ నిధులు కూడా విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. రేపు, మాపు అంటూ సర్కారు కాలయాపన చేస్తుండడంతో విద్యాబోధన ప్రశ్నార్థకంగా మారుతోంది.

విద్యాసంవత్సరం ప్రారంభంలోనే ప్రభుత్వం పాఠశాలలకు నిర్వహణ నిధులు విడుదల చేయాలి. వాటితోటే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, బడిబాట, పాఠశాలలకు అవసరమైన రిజిస్టర్లు, రికార్డులు, టీచింగ్ డైరీలు, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, విద్యార్థులకు నిర్వహించే పరీక్షా సామగ్రి, చాక్‌పీస్‌లు, బోర్డులు, దినపత్రికలు, విద్యుత్ బిల్లులు, ఇతర అవసరాలను వెల్లదీయాల్సి ఉంటుంది.

కానీ ఇప్పటివరకు నిధులు విడుదల చేయకపోవడంతో ఉపాధ్యాయులు, హెచ్ఎంలు సొంత డబ్బులతో బోధన, నిర్వహణ సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు మౌలిక వసతుల మధ్య విద్యాబోధన చేస్తూనే, వారిలో క్రీడా సామర్థ్యాలను కూడా పెంచాల్సి ఉంటుంది. అందుకు ప్రభుత్వం ఏటా క్రీడా నిధులు విడుదల చేయాలి. వాటిని కూడా నేటివరకు ఇవ్వలేదు. పంద్రాగస్టుకు నిర్వహించే క్రీడాపోటీల ఖర్చులు, బహుమతులు కూడా చేతినుంచే పెట్టాల్సి వచ్చిందని పలువురు ఉపాధ్యాయులు, హెచ్ఎంలు వాపోయారు.

**త్వరలో మంజూరవుతాయంటున్న అధికారులు**

పాఠశాలల నిర్వహణకు సంబంధించి డిటేయిలింగ్ ప్రొసీడింగ్స్ వచ్చాయని రెండు, మూడు రోజుల్లో నిధులు మంజూరు అవుతాయని వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారులు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1 నుంచి 8 తరగతుల వరకు ఉన్న 425 పాఠశాలల్లో కాంపోజిట్ గ్రాంట్‌కు రూ.88 లక్షలు, క్రీడలకు రూ.24.6 లక్షలు మొత్తం రూ.1.12 కోట్లు, అలాగే 131 సెకండరీ పాఠశాలలకు కాంపోజిట్ గ్రాంట్‌లకు రూ.54.15 లక్షలు, క్రీడలకు రూ.32.75 లక్షలు కలిపి మొత్తం రూ.86.90 లక్షలకు గాను ప్రొసీడింగ్స్ వచ్చాయని చెబుతున్నారు.

2024-25 విద్యాసంవత్సరానికి పాఠశాలల నిర్వహణకు సుమారు రూ.1.42 కోట్లు, క్రీడలకు రూ.57.35 లక్షలు కలిపి సుమారు రూ.1.99 కోట్లు ప్రొసీడింగ్స్ వచ్చాయని, ఇందులో 50శాతం నిధులను ప్రభుత్వం విడుదల చేయనున్నదని చెబుతున్నారు. హనుమకొండ జిల్లాలోని 542 పాఠశాలలకు సంవత్సరానికి గాను రూ.3.68 కోట్లు కాంపోజిట్ స్కూల్ గ్రాంట్ మంజూరు కావాల్సి ఉండగా మొదటి విడత కింద రూ.1.76 కోట్లు విడుదల కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

**పేఅస్తవ్యస్తంగా సర్కారు పాఠశాలల నిర్వహణ**

రంభమై నాలుగు నెలలుగా గడుస్తున్నా స్కూల్ గ్రాంటును విడుదల చేయని ప్రభుత్వం కంటి తుడుపుగా నిధులు విడుదల చేస్తున్నట్లు ఒక ప్రొసీడింగ్ మాత్రం విడుదల చేసింది. నిధులు మాత్రం విడుదల కాలేదు. భూపాలపల్లి జిల్లాలో 334 ప్రైమరీ, 84 సెకండరీ పాఠశాలలు ఉన్నాయి. 339 ప్రైమరీ పాఠశాలలకు 100శాతం గ్రాంటు కింద స్కూల్ గ్రాంట్ రూ.60 లక్షలు, స్పోర్ట్స్ గ్రాంట్ రూ.19.25 లక్షలు విడుదల కావాల్సి ఉంది.

అలాగే 84 సెకండరీ పాఠశాలలకు స్కూల్ గ్రాంట్ కింద రూ.32.50 లక్షలు, స్పోర్ట్స్ గ్రాంట్ కింద రూ.21 లక్షలు విడుదల కావాల్సి ఉంది. అయితే పాఠశాలలు పునఃప్రారంభంలో 50శాతం గ్రాంట్‌ను ప్రభుత్వం విడుదల చేస్తే ప్రధానోపాధ్యాయులు పాఠశాల నిర్వహణకు ఉపయోగిస్తారు. కాగా జిల్లాకు 50శాతం గ్రాంట్ కింద రూ.66.85 లక్షలు ఇప్పటికే విడుదల చేయాల్సి ఉంది. కాగా ఇప్పటివరకు నిధులు విడుదల చేయలేదు. మూడు రోజుల క్రితం మాత్రం నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రొసీడింగ్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు.

**నిధులు మంజూరు ఇలా..**

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిర్వహణ నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుంది. 1 నుంచి 30మంది విద్యార్థులు ఉంటే రూ.10వేలు, 31 నుంచి 100 మంది ఉంటే రూ. 25 వేలు, 101 నుంచి 250 మంది ఉంటే రూ.50వేలు, 251 నుంచి వెయ్యి మంది వరకు ఉంటే రూ.75 వేలు, వెయ్యిమందికి పైగా ఉంటే రూ.లక్ష ప్రతి సంవత్సరానికి విడుదల చేస్తుంది. అలాగే క్రీడల కోసం ప్రాథమిక పాఠశాలలకు రూ.5 వేలు, ప్రాథమికోన్నత పాఠశాలలకు రూ.10వేలు, ఉన్నత పాఠశాలలకు రూ.10వేలు అందిస్తుంది. పాఠశాలల గ్రాంట్స్ మంజూరు ఆలస్యం విషయంలో, జాడలేని క్రీడానిధులతోపాటు ఇతర విషయాలపై మాట్లాడేందుకు కూడా హెచ్ఎంలు, టీచర్లు భయపడుతుండడం గమనార్హం.

# ప్రభుత్వాస్పత్రిలో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీ

**వైద్యుల గైర్హాజరుపై ఆగ్రహం**

**సమయ పాలన పాటించాలని ఆదేశం**



కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దవాఖానలో సూపరింటెండెంట్, డాక్టర్లు డ్యూటీకి రాలేదని గుర్తించిన మంత్రి జూపల్లి, వారి గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షో కాజ్ నోటీసులు జారీ చేసి వారి నుంచి వివరణ తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి (ఆఓఊూ) డాక్టర్ స్వరాజ్యలక్ష్మిని మంత్రి ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుంటే వైద్యులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసమేనా అని ప్రశ్నించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా పలువురు పేషెంట్లతో మంత్రి జూపల్లి మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లు, నర్సులు సరియైన సమయానికి రావటం లేదని, తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని మంత్రికి వివరించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ.. రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసే బాధ్యత మనపై ఉందని డాక్టర్లు, నర్సులతో అన్నారు. అనంతరం దవాఖానలోని పలు విభాగాలను పరిశీలించారు. దవాఖానకు వస్తున్న పేషెంట్లు వివిధ విభాగాలను తెలిగ్గా గుర్తించేలా సైన్‌బోర్డులు పెట్టాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. త్వరలో ఆసుపత్రి అభివృద్ధిపై కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 25 లక్షలు కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

## చట్టం అధికార పార్టీకి చుట్టమా?

-మొదటి పేజీ తరువాయి

కనుసన్నల్లో పనిచేయడం దౌర్భాగ్యమని, ఇటీవల బీఆర్ఎస్ మాజీ ఎంపీపీపై తప్పుడు కేసులు పెట్టారని, దీనిపై హైకోర్టును ఆశ్రయించామన్నారు. కిందిస్థాయి అధికారులు తప్పు చేస్తే పైస్థాయి అధికారులు సరిచేయాల్సింది పోయి అందరూ ఒకేలా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై ప్రత్యేక అధికారిని నియమించి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి తప్పు చేసిన వారిని, తప్పుడు కేసులు పెట్టిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని వరంగల్ సీపీ, డీజీపీని కోరుతున్నామన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ మేతుకు తిరుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, పోతు రమణారెడ్డి, కర్ర ఆదిరెడ్డి, అరికెల ప్రసాద్, మాదారం మల్లయ్య, దూలం నాగరాజు, మాదాసి సతీశ్, మునుకుంట్ల రవి, కొసరి రాజు, వినుకొండ సురేందర్ చారి, మోరె మహేందర్ పాల్గొన్నారు.

## గంగారాం మండలంలో మంత్రి సీతక్క పర్యటన

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ గంగారాం మండలాల్లో మంత్రి సీతక్క, ఎంపి బలరాం నాయక్ పర్యటించి సుమారు 40 కోట్ల రూపాయల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఏజెన్సీ ప్రాంతం అవ్వడం తో పోలీసులు భారీ బందోబస్తు మధ్య పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా సీతక్క,ఎంపీ బలరాం నాయక్ లు మాట్లాడుతూ...వెనుకబడిన గంగారాం కొత్తగూడా మండలాలలో రోడ్డు లేని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. దేశ కోసం పాటుపడి న రాహుల్ గాంధీని చంపుతామని బీజేపీ ఎమ్మెల్యే మాట్లాడటం శోచనీయం అని వాక్యాలు చేసిన ఎమ్మెల్యే పై బీజేపీ చర్యలు తీసుకోవాలని ,రాహుల్ గాంధీ కి ప్రధాని మోడీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ బీఆర్ ఎస్ పార్టీలు రెండు కూడా ఒకేటానని సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే బిఆర్ ఎస్ పార్టీ రాదాత్తం చేస్తుందని దేశానికి సేవ చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అన్న విషయం బిఆర్ ఎస్ గుర్తుంచుకోవాలని సూచించారు.

# గ్రామాల్లో స్వచ్ఛత హి సేవ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

**-జెడ్పి సీఈవో విద్యలత**



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని పరిశీలించిన జడ్పీ సీఈఓ విద్యాలత. గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవా పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని జెడ్పి సీఈవో విద్యాలత అన్నారు. బుధవారం నాడు మండలంలోని వంగర, రత్నగిరి, ముల్కనూర్ గ్రామాలలో ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె హరితహారం, నర్సరీ, పంచాయతీ కార్మికులు చేస్తున్న పారిశుద్ధపనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛతను పాటిస్తే గ్రామాలు ఆరోగ్యవంతంగా ఉండడమే కాకుండా ఎంతో అభివృద్ధి చేసిన వారు అవుతారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం,ఏపీవో కుమారస్వామి, కార్యదర్శులు పూర్ణచందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన మహాగణపతి



**నర్సంపేట/ప్రజాజ్యోతి**

నర్సంపేట పట్టణంలోని 1వ వార్డు, 14వ వార్డు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భాగంగా గణపతి నిమర్జనం ఉత్సవంలో పాల్గొన 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం,ఈ సందర్భంగా వారు 1వారు 14వ వార్డు ప్రజలకు వినాయక నిమజ్జన శుభాకాంక్షలు తెలియజేస్తూ...ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ,నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని ఆ మహా గణపతిని వేడుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో 14వ వార్డు అధ్యక్షులు నాయిని వేణు చెంద్,1వ వార్డు అధ్యక్షులు కొల్లాపురం రాజేష్ కుమార్, నాయిని సతీష్,1వ వార్డు కమిటీ సభ్యులు రాధారపు శివాజీ,గడ్డం వినయ్,కొండ నరేష్ ,మేక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**-ఎంజీఎం ఆసుపత్రి హెచ్ఓడీలతో సమీక్షించిన కలెక్టర్**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్18 (ప్రజాజ్యోతి):**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళితో కలిసి ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోగులకు మెరుగైన వైద్యం అందించుటకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత విభాగాల హెచ్ఓడీలతో కలెక్టర్ కూలంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంజీఎం ఆస్పత్రికు ప్రతిరోజు సుమారు 2000 మంది అవుట్ పేషెంట్ వస్తున్న దృష్ట్యా ఓపి యూనిట్ను వయోవృద్ధుల వార్డుకు మార్చాలని, వయోవృద్ధుల వార్డును కాకతీయ మెడికల్ కళాశాలలోని పి ఎం ఎస్ ఎస్ వై కు మార్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతమున్న ఓపి వార్డును నవీకరించి రోగులు, అటెండెంట్స్ ల విశ్రాంతి కొరకు ఏర్పాటు చేయాలన్నారు. రోగుల సౌకర్యార్థం ఓపి లో చీటీలు అందించే కౌంటర్ల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు ఈ సమావేశంలో సూపరింటెండెంట్ మురళి, ఆర్ ఎం ఓ లు శ్రీనివాస్, మురళి, శేషు, రేడియాలజీ బయో కెమిస్ట్రీ, పాథాలజీ, రేడియో థెరపీ, పీడియాట్రిక్స్ తదితర విభాగాల హెచ్ ఓ డి లు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పి పాఠశాలకు సౌండ్ సిస్టం బహూకరణ

**కొత్తగూడ సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి )**

ఎదుళ్లపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల పదోన్నతులు, బదిలీలో వెళ్లిన ఉపాధ్యాయులు డబ్బగట్ల శ్రీదేవి( హెచ్. ఎం ) మల్కం వీరస్వామి, మద్దెల సూరయ్య, ఈసాల లక్ష్మయ్య, శ్రీలత, మేడ సుజాతలు పన్నెండు వేల రూపాయల విలువ గల సౌండ్ సిస్టం పాఠశాలకు ప్రధానం చేశారు. అలాగే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థి అనుముల ఎలెందర్ కు స్టడీ మెటీరియల్ ఉపాధ్యాయుడు ఈసాల లక్ష్మయ్య అందజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే సేవా దృక్పథం కలిగిన సదరు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చిరుసత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం యం. డి. మస్తాన్, ధనుసరి అంజయ్య, బత్తిని వెంకటేశ్వర్లు, నాంపల్లి.కృష్ణ మోహన్, గట్టు వేణు, ఇర్ప ఎలెంద్ర, పెనక రామస్వామి పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో జవాబుదారీ తనం అవసరం

**- బల్దియా కమీషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**- పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్18 (ప్రజాజ్యోతి):**

విధి నిర్వహణలో జవాబుదారీతనం అవసరం అని బల్దియా కమీషనర్ డా అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో పలు అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నాలాలు, చెరువులు, బఫర్ జోన్లు, ఎఫ్ టి ఎల్ లో ఉన్న నిర్మాణాలతో పాటు కార్పొరేషన్ పరిధిలో ఉన్న పార్కుల సమాచారం ప్రభుత్వ అస్తుల సంబంధిత సమాచారంతో పాటు నగర వ్యాప్తంగా 66 డివిజన్ లలో ఉన్న పక్కా గృహాలు బిపిఎల్ గృహాలకు సంబంధించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి గుర్తించి సమగ్ర వివరాలతో నమోదు చేసి నివేదిక అందజేయాలని తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి సంబంధిత అంశాలను ఇన్చార్జి సి పి ని కమీషనర్ అడిగి తెలుసుకున్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు లను క్షేత్ర స్థాయిలో పరిశీలన అనంతరం వారికి నిర్దేశించిన ఫీజు చెల్లించేలా చూడాలని ఇందుకు చెందిన దశల వారిగా ఫైళ్ల పురోగతి సమాచారంపై టౌన్ ప్లానింగ్ సిబ్బందికి అవగాహన అవసరం అని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రకటన



బోర్డుల (అడ్వర్టైజ్మెంట్) రేనివల్ నోటీసులు జారీ అనుమతుల అందజేత తీరును ఇన్చార్జి సి పి నీ కమీషనర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమం లో పట్టణ ప్రణాళిక విభాగానికి చెందిన ఫిర్యాదులు, అవే సమస్యలు పునరావృతం అవుతున్నాయని వాటి పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ సి పి లు శ్రీనివాస రెడ్డి, ఎర్షాధ్, టి పి ఎస్ లు అనిల్, రజిత, రోజా రెడ్డి, శ్రీకాంత్, టి పి బి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రిపోర్టర్ జగన్





**కేసముద్రం ,సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ నిహైదరాబాదులోని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ జర్నలిస్టు క్రాంతికుమార్ మరియు కేసముద్రం ప్రజా పక్షం రిపోర్టర్ మారెపాక జగన్ తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డితో వివిధ రకాల జర్నలిస్టుల, రిపోర్టర్ల సమస్యల గూర్చి , అలాగే అక్రిడేషన్ , హెల్త్ కార్డులు మరియు ఇండ్ల స్థలాలు కేటాయింపులపై సమస్యల గురించి వారితో చర్చించడం జరిగింది . తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల జిల్లా పరిధిలో పనిచేస్తూ ఉండే రిపోర్టర్లు మరియు జర్నలిస్టుల సాధకబాధకాల ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారికి విన్నవించడం జరిగింది . అర్హులైన జర్నలిస్టుల మరియు రిపోర్టర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేస్తామని , వారికి ఉన్న సమస్యలు , ఇబ్బందులను, గుర్తు చేయగా మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించడం జరిగింది. తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు తీరేలా చూస్తామని వారు వారికి తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసం

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి**
అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసం సందర్భంగా కొత్తకొండలో కార్యక్రమం బుధవారం కొత్తకొండ గ్రామంలో పోషణ్ మహా కార్యక్రమంలో భాగంగా ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోషణ్ మేళా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఎత్తుకు తగిన బరువు వయసుకు తగిన బరువు లేని పిల్లలకు డాక్టర్ చేత హెల్త్ చెకప్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ పి.స్వరూప , డాక్టర్ మౌనిక, కొత్తకొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ నాగరాజు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సునీత , ఐసిడిఎస్ సూపర్వైజర్ అనితాదేవి, హెల్త్ సూపర్వైజర్, గ్రామపంచాయతీ కార్యదర్శి వేణు రెడ్డి, ఏఎన్ఎం సత్యవేద, ఆశా కార్యకర్తలు సరిత, స్వరూప , అంగన్వాడి టీచర్లు రమాదేవి, వెంకటమ్మ,, స్వరూప,తల్లులు పాల్గొన్నారు .




# బిజెపి ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

**భీమదేవరపల్లి సిటీ టైమ్స్ సెప్టెంబర్ 18**
టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మను యూత్ కాంగ్రెస్ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు గజ్జల రమేష్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ చౌరస్తాలో దగ్ధం చేశారు. రాహుల్ గాంధీ నీ మీ నాయనమ్మ ఇందిరా గాంధీ నీ చంపినట్లే నిన్ను చంపుతామని అనటం ఈ దేశం కోసం ప్రాణాలు విడిచిన ఒక గొప్ప కుటుంబం గురించి, రాహుల్ గాంధీ గురించి ,ఆ విధంగా మాట్లాడడం బిజెపి మాజీ ఎమ్మెల్యే కి సిగ్గు చేటని రాహుల్ గాంధీ కి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బిజెపి పార్టీ నేతలు తన అక్క సును వెళ్లకకుతున్నారని, రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని బిజెపి ఎమ్మెల్యేలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల ప్రేమ అభిమానం ముందు అవన్నీ తక్కువేనని, అరవింద్ సింగ్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని రాహుల్ గాంధీ కి క్షమాపణ చెప్పాలని లేనియెడల బిజెపి ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప, యూత్ కాంగ్రెస్ నాయకుడు జక్కుల అనిల్ యాదవ్, తాళ్లపల్లి కిరణ్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లి సుమన్ ,కుర్ర శ్రీకాంత్ కొమ్ముల రవీందర్ ,పచునూరి కరుణాకర్ ,రోడ్డ అజయ్, వల్లాల మహేష్ ,రోడ్డ విజయ్ ,గట్టు ప్రభాకర్ ,అప్పని అజయ్ ప్రభు కిరణ్, కళావతి స్వర్ణలత రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మించాలి

-ఎమ్మెల్యే కి వినతి పత్రం,



**శాయంపేట సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి :**
మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మరియు అంబేద్కర్ విగ్రహ నిర్మాణం చేయాలంటూ అంబేద్కర్ యూత్ సభ్యులు భూపాల్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి బుధవారం వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మా గ్రామంలో నిర్మించాలంటూ ఎమ్మెల్యేను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు చెన్న రమేష్,పెంబర్తి వినయ్,రమేష్, భరత్ చంద్ర,సంపత్,రవితేజ, రవికుమార్,నరేష్,రమేష్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గీతాన్ని అవమానపరిచిన కాంగ్రెస్ నాయకులు

-జాతీయ గీతాన్ని రెండు లైన్లకే వదిలేసిన నాయకులు పూర్తి పరిపాలన కొన సాగించెన

-తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు చాడ మరియా సురేఖ

**వర్ధన్నపేట సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి):**



వర్ధన్నపేట. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో సహా కాంగ్రెస్ నాయకులు జాతీయ గీతాన్ని , తెలంగాణ గీతాన్ని అవమానపరిచారని తెలుగుదేశం పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఇన్చార్జి చాడా మరియా (సురేఖ) అన్నారు. స్వాతంత్రం తెచ్చిన పార్టీ మాది అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ నాయకులు కనీసం జాతీయ గీతాన్ని ఆలపించకపోవడం. తెలంగాణ గీతాన్ని రెండు లైన్లు పాడి వదిలేయడం సిగ్గుచేటు. జాతీయ గీతానికి చేసిన అవమానానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని చాడా మరియా సురేఖ అన్నారు...

# నిరభ్యంతరంగా, నిర్భయంగా ఫిర్యాదు చేయొచ్చు

- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
-వంగర సబ్ ఇన్స్పెక్టర్ గొల్లపల్లి దివ్య.




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి :**

వంగర పోలీస్ స్టేషన్ లో ఇటీవలే నూతనంగా సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన గొల్లపల్లి దివ్య మీడియాతో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, జూదం ఆడటం, గుట్కాల విక్రయం, మరీ ముఖ్యంగా గంజాయి వాడకం లాంటి అసాంఘిక కార్యక్రమాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలను ఏ మాత్రం ఉపేక్షించబోమని, ఇట్టి విషయాల పట్ల ఏ మాత్రం సమాచారం ఉన్న వెంటనే నిరభ్యంతరంగా పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు అందించాలని, ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఇటీవల సైబర్ నేరాల సంఖ్య పెరుగుతుందని ఎటువంటి అనుమానాస్పద మెసేజ్ లు వచ్చినా, ఫోన్ కాల్స్ వచ్చిన అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన లింకులను ఓపెన్ చేయవద్దని కోరారు. సైబర్ మోసానికి గురైనా, డబ్బులు పోగొట్టుకున్నా వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అవసరమైతే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయవచ్చని కూడా తెలియజేశారు.

# ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి.**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోవిశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విశ్వకర్మ జయంతిని ఘనంగానిర్వహించారు. మంగళవారం విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని, విశ్వకర్మ బ్రహ్మ మానస పుత్రుడు అన్నారు. ఈ విశ్వానికి మూలాధారం అయినటువంటి వ్యక్తి ప్రతి చేతి వృత్తి వారికి అభయమిచ్చే, ఆశ్రయమిచ్చే దేవుడని, మహా జ్ఞాని అని సనాతన ధర్మంలో విశ్వకర్మకు ఉన్న ప్రాధాన్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సునీల్ కుమార్ సమీక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది, ఈ కార్యక్రమంలో పెందోట రామనాథం ,ఎలుసోజు యాదమ చారి ,మొరుపోజు సునీల్ కుమార్ ,పెందోట,వెంకన్న రాగి హరికృష్ణ ,రాగి నవీన్, వలబోజు శ్రీనివాస్, దాసరోజు హరికృష్ణ, రాగి శ్యామ్, ఆకారపు విష్ణు మరియు గ్రామ విశ్వబ్రాహ్మణులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దోపిడి విముక్తికి ఎర్రజెండా పోరాటాలే ప్రత్యామ్నాయం






-రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే బిజెపికి పుట్టగతులుండవు
-మెడికల్ కళాశాలకు రైతాంగ సాయుధ పోరాట యోధులు మద్దికాయల ఓంకార్ పేరు పెట్టాలి
-అమరవీరులను స్మరిస్తూ ఎంసిపిఐ(యు) కాగడాల ప్రదర్శన

**నర్సంపేట/ప్రజాజ్యోతి**

ప్రజా సమస్యల పరిష్కారానికి, దోపిడి విముక్తికి ఎర్రజెండా పోరాటాలే ఏకైకప్రత్యామ్నాయమని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి అన్నారు. రోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) - ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరిస్తూ కాగడాలు కొవ్వొత్తులతో నర్సంపేట పట్టణంలో ప్రదర్శననిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సుమారు అయిదు సంవత్సరాల పాటు సుదీర్ఘంగా జరిగిందని ఈ క్రమంలో అప్పటి నెహ్రూ ప్రభుత్వం నైజాం రజాకార్లకు అండగా నిలిచి ప్రజా ఉద్యమకారులపై నిరంకుశంగా కాల్పులు జరుపుతూ అణచివేత చర్యలకు పాల్పడి వేలాదిమంది ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారని చివరకు ప్రజా తిరుగుబాటుకు నైజాం నవాబు తలవంచకు తప్ప లేదన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు కొన్ని ప్రజా అనుకూల చట్టాలు సాధించుకున్నారని తెలిపారు. ఇలాంటి ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రైతాంగ పోరాటాన్ని వక్రీకరించి మతాన్ని అంటగట్టడం బిజెపికే చెల్లిందన్నారు. నేటి పాలకుల సైతం నైజాం నవాబు వలె పాలన కొనసాగిస్తూ ప్రజలకు చెందాల్సిన సంపదను దోపిడిదారులైన పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ విధానాల రూపొందిస్తున్నారని ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే శ్రామిక వర్గ హక్కులను హరించి పోరాడితే అణచివేసేందుకు చట్టాలను మారుస్తున్నారని మన ప్రాంతాన్ని మనమే పాలించుకున్న నేటికీ నిలువ నీడలేని పేదలు 40 శాతంగా ఉన్నారని వివిధ రకాల భూములన్ని అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకునే పాలకూడే లేదని ఇలాంటి పరిస్థితుల్లో నాటి తెలంగాణ రైతంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ మార్క్సిస్టు యోధుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ త్యాగనిరతి ఎంతో ఆదర్శనీయమని అలాంటి నాయకుని ఆదర్శాన్ని గుర్తించడంలో పాలకవర్గాలు వివక్షత పాటించడం సరైనది కాదని తక్షణమే నర్సంపేటలో నిర్మించిన మెడికల్ కళాశాలకు ఆ మహనీయుని పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం కలకొట్ల యాదగిరి జన్ను రమేష్ డివిజన్ నాయకులు హనుమాన్ల రమేష్ గజవెల్లి జగపతి రవి జన్ను జమున గడ్డం స్వరూప తదితలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం మూడు లక్షల విరాళం

-ఎస్. ఆర్ .ఆర్. ఎం.డి. శ్రీనివాస్ రెడ్డి.
-గౌడ సంఘానికి అడగగానే ఆదరణ కల్పించిన
-ఎస్.అర్.అర్.ఫౌండేషన్ ఎం.డి
-పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి.**



రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గౌడ సంఘానికి సర్వాయి పాపన్న విగ్ర ప్రతిష్టాపనకై విరాళాలు అడగగానే 3,00,000/- లక్షల రూపాయలు వారి కుల సంఘానికి హైదరాబాద్ లో ఎస్ ఆర్ ఆర్ ప్రాజెక్ట్ అధినేత పర్పస్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం హైదరాబాదులో అందించడం జరిగింది అని గౌడ సంఘ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడు. తండ్రి పేరు నాసగోని ధర్మన్నగౌడ్. చుట్టు పక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్నదొర అనేవారు. తండ్రి చిన్నతనంలోనే చనిపోయారు. సర్వమ్మ అతడి తల్లి. అందరు అతన్ని పాపన్న గౌడ్అని పాపన్న దొర అన్ని పిలిచేవారు. పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడు. అతను శివున్ని కూడా ఆరాధించేవాడు. తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు. పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నా స్వగ్రామమైన మైలారంలో పెట్టడం నాకు ఎంతో సంతోషాన్ని నింపారని వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కోల కొమురయ్య, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్, బైరి యాకన్న, కోలా అనిల్,కోల సంపత్, బైరి రమేష్ ,జనగాం శీను, యాకయ్య,పట్టపుర్రం బిక్షపతి, కోల నాగరాజు గౌడ సంఘం మిత్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

–జీఎస్సార్,

శాయంపేట సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి :

మహిళలు స్వశక్తితో ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని కొత్తగట్టుసింగారం గ్రామంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ మరియు ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ మరియు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. మహిళల సంక్షేమం కొరకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజ్వల్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వరంగల్ వారు చేస్తున్నటువంటి బీసీఐ హెచ్ ఎం ప్రాజెక్ట్ లోకల్ స్టేక్ హోల్డర్స్ కన్వర్జెన్సీ ప్రజ్వల్ మండలంలోని చేస్తున్నటువంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాలను భూసారాన్ని కాపాడాలి రసాయనికి ఎరువులను తగ్గించి నాణ్యమైన దిగుబడి సాధించడం కొరకై అనేక కార్యక్రమాలును అభినందిస్తూ మండలంలోని గ్రామాలలో రైతుల క్షేత్రాలలో భూసార పరీక్షలు చేయించి భూసార పరీక్షలు ఆధారంగానే ఎరువులు వేసుకొని నాణ్యమైన దిగుబడులు సాధించే దిశగా రైతులందరూ కూడా ముందుకు సాగాలని సూచించారు.అదేవిధంగా ప్రజ్వల వారు ఏర్పాటు



చేసినటువంటి రంగోలి ద్వారా ప్రాజెక్టు అమలు చేసిన కార్యక్రమాలను రంగోలి ద్వారా క్షేత్ర సిబ్బంది ఎంఐఎస్ కోఆర్డినేటర్ అక్కల రమేష్ ఎమ్మెల్యే కి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర స్పెషల్ ఆఫీసర్ ఏవో గంగజమున ప్రజ్వల సీఈవో రామ్మూర్తి ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి జాతీయ అకాడమీ కన్స్ట్రక్షన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ కుమార్ ఏఎంసి వైస్ చైర్మన్ మారేపల్లి బుచ్చన్న మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి మాజీ ఏఎంసి చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో





–కేంద్రమంత్రి రన్ వీత్ సింగ్

–సింగ్ దిష్టిబొమ్మ దగ్ధం.

రాయపర్తి మండలం సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి.

స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమా యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు పార్టీ అగ్ర నేత,లోక్ సభ ప్రతిపక్ష నేత గౌరవనీయులు రాహుల్ గాంధీ పైన, కేంద్ర రైల్వేశాఖ సహాయక మంత్రి, రన్ వీత్ సింగ్ బిట్టు చేసిన వివాదాస్పద వాక్యాలను ఖండిస్తూ పెద్ద ఏత్తున, వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు, బిజెపి నేతల ప్రకార్డులనూ ప్రదర్శిస్తూ, పెద్ద ఎత్తున ఆదోళన చేస్తూ, రణ్ విత్ సింగ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, నిరసన ప్రదర్శనలతో హోరెత్తింఛీనా కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రన్ వీత్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలంటూ డిమాండ్ చేశారు. బాధ్యతాయుదమైన కేంద్రమంత్రి పదవిలో ఉంటూ ప్రతిపక్ష నేతపై ఇష్టానుసారంగా మాట్లాడిన బిట్టును వెంటనే మంత్రిపదవి నుంచి తొలగించాలంటూ డిమాండ్ చేశారు.రాహుల్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీని చూసి బీ.జే.పీకి భయం పట్టుకుందని రవీందర్ రెడ్డీ.విమర్శించారు. బీ.జే.పీని బండారం మొత్తాన్నీ ఆయన లోక్‌సభ సాక్షిగా బట్టబయలు చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని కూడా గౌరవించని పార్టీ బీజేపీ అని, అలాంటి వాళ్లకు దేశం కోసం ప్రాణాలను అర్పించిన గాంధీ కుటుంబంపై విమర్శలు చేసే హక్కు లేదని చెప్పారు.ఈ కార్యక్రమం బ్లాక్ అధ్యక్షులు హమ్యు నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉల్లంఘాల యాదగిరి, గోవర్ధన్ రెడ్డి కృష్ణారెడ్డి మహేందర్ రెడ్డి నరసయ్య గుగులోతూ యాకుభూ మచ రమేష్ .

# మృతుల కుటుంబాలకు పరామర్శ

చిట్యాల( ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 18,

వివిధ కారణాలతో పరమావధించిన మండల కేంద్రానికి చెందిన తుడిచెర్ల స్వామి వారి తండ్రి నర్సయ్య, ఒడితల గ్రామానికి చెందిన కోడూరి రాజసమ్మయ్య, గోపాలపురం గ్రామానికి చెందిన ఎర్రబోయిన సతీష్ ల కుటుంబాలను బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశీధర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. వారి వెంట బుర్ర వెంకటేష్ గౌడ్, గజనాల రవీందర్ గుండ మణికుమార్,



మల్లేష్ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ గైక్వాడ్ దిష్టి బొమ్మ దహనం



శాయంపేట సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి :

కాంగ్రెస్ ఎంపీ లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై మహారాష్ట్ర శాసనసభ్యులు సంజయ్ గైక్వాడ్ మరియు బిజెపి నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం మండలంలోని మాందారిపేట స్టేజి వద్ద జాతీయ రహదారిపై కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సంజయ్ గైక్వాడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై సంజయ్ గైక్వాడ్ చేసిన అనుచితవ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని గౌరవప్రదమైన చట్టసభలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి మన దేశ అత్యంత చట్టసభ అయినా లోకసభలో ప్రతిపక్ష నేత అయినా రాహుల్ గాంధీ గారి నాలుక కోస్తా అని మాట్లాడడం సిగ్గుచేటు అని అలాంటి వ్యాఖ్యలు చేసిన సంజయ్ గైక్వాడ్ ను వెంటనే చట్టసభల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని అనుసరించి ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో తాను రిజర్వేషన్ల గురించి మాట్లాడిన మాటలను వక్రీకరించి మాట్లాడడం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ మాజీ ఎంపీపీ చంద్రప్రకాష్ మాజీ జడ్పిటిసి సభ్యులు చల్లా చక్రపాణి మండల నాయకులు చిన్నం రవి దుభాన్ కృష్ణమూర్తి నిమ్మల రమేష్ భాస్కర్ బాసని శాంత కుమారస్వామి ప్రపంచ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బురాన్ పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షునిగా ఇంతల వీరారెడ్డి



రేపటి మండలం సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి.

స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమా యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారంరాయపర్తి మండలం, బురహాన్ పల్లి గ్రామానికి చెందిన ఇంతల వీరారెడ్డి నీ తాత్కాలిక అధ్యక్షునిగా నియామకం చేసిన తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యు నాయక్, మరియు మండల పార్టీ ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా ఇంతలా వీరారెడ్డి మాట్లాడుతూఈ అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేందర్ రెడ్డి కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వీరితో పాటు ఈ కార్యక్రమంలోమండల ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## DA లను వెంటనే విడుదల చేసి బిల్లులను చెల్లించాలి



**చిట్యాల ( ప్రజా జ్యోతి )**

సెప్టెంబర్ 18,మండలంలో తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ములుకల్ల తిరుపతి, పత్తి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల లో భాగంగా 5 డి ఎ లను విడుదల చేసి పెండింగ్ బిల్లులు ఏకకాలంలో చెల్లించాలని, పి ఆర్ సి ని ప్రకటించి, సి పి ఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలనీ, జిపిఎఫ్ బిల్లులు, మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమం లో తపస్ జిల్లా అధ్యక్షులు మారబోయిన మహేందర్,మండల శాఖ అధ్యక్షుడు కానుగుల రఘుపతి, జిల్లా నాయకులు ఏదుల మనోహర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా నిలబడిన

**మరిపెడ మండల ఫాస్టర్స్**



**మరిపెడ సెప్టెంబర్18,(ప్రజా జ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లోని ఫాస్టర్స్ పీఎస్ఎమ్ టీం.. ప్రేమ స్వరూపి మినిస్ట్రీ వ్యవస్థాపకులు డా" పాల్ విశ్వనాథం ఆధ్వర్యంలో ఖమ్మం లోని రామన్న పేట,దానివాయిగూడెం,దవస్లాపురం, తదితర కాలనీ లో ప్రకృతి విలయానికి వరదలో ఇండ్లు,వస్తువులు కొట్టుకుపోయి నిరాశ్రయులైన వారికి ప్రేమ స్వరూపి మినిస్ట్రీ వ్యవస్థాపకులు డా"పాల్ విశ్వనాథం ఆదేశాల తో మరిపెడ మండల పాస్టర్స్ 30 కుటుంబాలకు నిత్యావసర వస్తువుల తో కూడిన సామాగ్రీ,దుప్పట్లు, వస్త్రాలను మరిపెడ మండల ఫాస్టర్స్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమం లో పాల్గొన్న పాస్టర్స్ పీఎస్ఎమ్,టీమ్ మెంబర్స్ మరిపెడ మండల పాస్టర్స్ ప్రెసిడెంట్ సూరబోయిన దావీదు,దేవ సహాయం,మిఖాయేల్,రాజేష్,ఉపేందర్,శాంతి అమ్మ,ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా వద్ద ప్రజా నిరసన దీక్ష






**- ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో దీక్ష**

**- సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే నరేందర్, బిజెపి నాయకుడు ప్రదీప్ రావు తదితర నాయకులు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో పాటు నగర మేయర్ గుండు సుధారాణి పక్షపాత వైఖరికి నిరసనగా గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో వరంగల్ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరానికి బిఆర్ఎస్ నేత, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపు నరేందర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ 40వ డివిజన్ లో ప్రజలకు మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి పనులు చేపట్టకపోవడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మేయర్ ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్ల డివిజన్లకు నిధులు కేటాయించకుండా పక్షపాత ధోరణి ప్రదర్శించడం సరియైనది కాదని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు దీక్ష చేస్తున్న మరుపల్ల రవికి అండగా ఉంటామన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ ప్రజా నిరసన దీక్షను సందర్శించి సంఘీభావం తెలిపి రాజకీయాలకతీతంగా 40 డివిజన్లో ఎటువంటి కార్యక్రమం చేపట్టిన నా మద్దతు ఉంటుందని నేటి ప్రభుత్వానికి ప్రజలు త్వరలో బుద్ధి చెప్తారని అన్నారు. అన్ని డివిజన్ లోని కార్పొరేటర్లందరిని మేయర్ సమానంగా చూడాలన్నారు. వరంగల్ మహా నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్ మాట్లాడుతూ డివిజన్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత మేయర్, అధికారులపై ఉందని వారు పట్టించుకోకపోవడం వలననే ప్రజలురోడ్లు ఎక్కి ఆందోళన చేయవలసి వస్తుందని అన్నారు. అనంతరం 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ డివిజన్లోని అనేక సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు మేయర్, కమిషనర్ మరియు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన కనీసం సమస్యలను అడిగి తెలుసుకున్న పాపాన పోలేదని వాటి పరిష్కారానికి ఏనాడు దృష్టి సారించక మేయర్ పక్షపాత వైఖరి అవలంబిస్తుందన్నారు. ఇదివరకే బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ధర్నా చేసి 13 డిమాండ్లతో వినతిపత్రం ఇచ్చిన ఇప్పటివరకు స్పందించలేదన్నారు. అందుకే ప్రజా నిరసన దీక్ష చేయవలసి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే మళ్లీ ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు. ఇట్టి ప్రజా నిరసనదీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, కార్పొరేటర్లు దిడ్డి కుమార స్వామి, ఆవాల రాధికా రెడ్డి, గుగులోతూ దివ్య రాణి రాజు నాయక్, సిపిఎం నాయకులు సింగార బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు ఎడ్ల అశోక్ రెడ్డి, పుల్లారావు, తాబేటి వెంకట్ గౌడ్ లతోపాటు స్థానిక నాయకులు ఆకుతోట రాజు, పూజారి విజయ్, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, కుండె రాజు, బొల్లం యాకయ్య, మిర్యాల కుమారస్వామి, దార్ల రాజేశ్వర్, పోలేపాక రాజన్ బాబు, మేకల శరబంధం, పసునూరి రమేష్, మేకల రవి, మంద నవీన్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు చిల్లర మాటలు మానుకోవాలి

**వర్ధన్నపేట సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట ఎస్సీ సెల్ ఆధ్వర్యములో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్ మాట్లాడుతూ... మంగళవారం 17.9.2024 రోజున తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పరిపాలన దినోత్సవం అని చెప్పుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జాతీయ జెండా ఆవిష్కరించిన తర్వాత ఏ ఒక్కరు కూడా జాతీయ గీతాన్ని ఆలపించకుండా జాతీయ జెండాను అవమానపరిచి రాజ్యాంగాన్ని అవమానపరిచి జై కాంగ్రెస్, కె.ఆర్ నాగరాజు నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు ఇవ్వడం మీ మూర?త్వానికి నిదర్శనం, ఆ తర్వాత మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన తరువాత కనీసం రాష్ట్ర గేయాన్ని రెండు లైన్లు కూడా పాడలేని పరిస్థితిలో మీ నాయకుడు మీ కార్యకర్తలు ఉండడం వర్ధన్నపేట నియోజకవర్గానికి సిగ్గుచేటు, మీరు తప్పులు చేసి తప్పును కప్పి పుచ్చుకునేందుకు ప్రతిపక్షాల మీద నిందలు వేయడం మీ మూర?త్వానికి మరో నిదర్శనం,ఇప్పటికైనా దయచేసి జాతీయ గీతాన్ని,అదేవిధంగా రాష్ట్ర గేయాన్ని పాడటం నేర్చుకోండి. మీకు పాడడం చేతకాకపోతే కనీసం ఒక మైకు పెట్టుకొని పాడాలి అంతే గానీ పాడడం చేతగాక ఆడలేక మద్దెల దరువు అన్నట్టు మీరు మీ నాయకులు మమ్మల్ని విమర్శించడం మీ చేతకాని తనానికి నిదర్శనం. ప్రెస్ మీట్ పెట్టిన మీరు ఒకసారి ఆత్మ పరిశీల చేసుకోండి రాజ్యాంగం పైన మీకు ఎలాంటి అవగాహన ఉందో తెలుసుకొని ఇతరులను విమర్శించండి. అంతే తప్ప తప్పును ఒప్పు అని ఒప్పును తప్పు అనే సంస్కృతి కేవలం మీకు కాంగ్రెస్ పార్టీకే వర్తిస్తుంది. ఇప్పటికైనా నిజా నిజాలు తెలుసుకొని ముందుకు పోతే చాలా మంచిది అని హెచ్చరించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చిలుముల్ల కొమురయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అయిత ఎల్లయ్య, నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు తటికాయల సురేష్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అయిత ఎల్లయ్య, డివిజన్ అధ్యక్షులు కొండేటి సంపత్ , కందిక సారయ్య, సీనియర్ మండల నాయకులు మారిపట్ల వేణు,మారుపల్లి వంశీ ,ఎస్సీ నాయకులు అందె కృష్ణమూర్తి, తాండ్ర ప్రభాకర్, మల్లేపాక రాజు, అయిత రాజు, చీపురు భిక్షపతి, తూల్ల శ్రీకాంత్, కంధిక రాజు, తరుణ్,రాజశేఖర్,కంజర్ల రవి, పాల్గొన్నారు...

# మహేశ్ కుమార్ గౌడ్ కు ఘన స్వాగతం పలికిన కొండా మురళీ





వరంగల్ సిటీ, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి హోదాలో తొలిసారి ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా బుధవారం నగరానికి విచ్చేసిన టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు శాలువాతో సత్కరించి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు శివుని చిత్రపటాన్ని మహేష్ కుమార్ గౌడ్ బహూకరించడం జరిగింది. అనంతరం భద్రకాళి దేవాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేయడం జరిగింది. కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నైమిశారణ్య పీఠాధిపతి శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి ప్రవచనాలు







భీమదేవరపల్లి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి

శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్త కొండ నందు నైమిశారణ్య పీఠాధిపతి శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి వారు విచ్చేయగా ఆలయ అర్చకులు కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు, దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, శ్రీ వీరభద్ర స్వామి వారికి అభిషేకము నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో ఏకబిల్వ మొక్కను నాటినారు. బుధవారం కొత్తగుంట వీరభద్ర స్వామి దేవాలయంలో నైమిశారణ్య పీఠాధిపతి శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి వారు శ్రీ శివ లీలా విలాసం ప్రవచన కార్యక్రమంలో భాగంగా ప్రపంచానికి భారత దేశం పూజ గది వంటిదని ఈ దేశంలో నిర్వహించే యజ్ఞ యాగాదుల వల్ల సమస్త ప్రపంచం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. శివుడు ఐశ్వర్య కారకుడని లయకారకుడని మృత్యువును తొలగించేవాడని కాలాతీతుడని మనల్ని ఎవరూ గమనించలేదనుకోవడం తప్పని విశ్వవ్యాప్తమైన ముక్కంటి కన్నుల నుండి తప్పించుకోవడం సాధ్యం కాదని తెలిపారు. మన మనసుల్లో గల చీకటి స్వరూపాన్నే తొలగించడాన్ని నిదర్శనం స్వరూపమే శివ రాత్రి తత్వమని, ఒక్క శివరాత్రి ని శ్రద్ధగా నిర్వహిస్తే ఆ ఈశ్వరుడు పాప పుణ్యాల ఫలితంగా జీవుడు అనుభవించే వందల జన్మలలో ఒక జన్మను తగ్గిస్తాడని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఈఓ కిషన్ రావు, ఉప ప్రధానార్చకుడు కే రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్, సందీప్, వినయ్ శర్మ, వీరభద్రయ్య ,గురు ప్రసాద్, కోటి, శ్రావణ్, శరత్ చంద్ర, సిబ్బంది రవీందర్ ,నారాయణరావు, శ్రీధర్, అటెండర్ రాజకుమార్ ,బిక్షపతి, దేవాలయ మాజీ చైర్మన్లు చంద్రశేఖర్ గుప్త , మాడిశెట్టి కుమారస్వామి, స్థానిక భక్తులు కంకల సమ్మయ్య కొంగొండ సమ్మయ్య ఎర్రశెట్టి ఉపేందర్, కంకల సదానందం , భక్తులు పాల్గొన్నారు శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్త కొండ నందు నైమిశారణ్య పీఠాధిపతి శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి వారు విచ్చేయగా ఆలయ అర్చకులు మరియు కార్యనిర్వాహణాధికారి గారు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి మరియు శ్రీ వీరభద్ర స్వామి వారికి అభిషేకము నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో ఏకబిల్వ మొక్కను నాటినారు. అనంతరం శ్రీ శివ లీలా విలాసం ప్రవచన కార్యక్రమంలో భాగంగా ప్రపంచానికి భారత దేశం పూజ గది వంటిదని ఈ దేశంలో నిర్వహించే యజ్ఞ యాగాదుల వల్ల సమస్త ప్రపంచం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. శివుడు ఐశ్వర్య కారకుడని లయకారకుడని మృత్యువును తొలగించేవాడని కాలాతీతుడని మనల్ని ఎవరూ గమనించలేదనుకోవడం తప్పని విశ్వవ్యాప్తమైన ముక్కంటి కన్నుల నుండి తప్పించుకోవడం సాధ్యం కాదని తెలిపారు. మన మనసుల్లో గల చీకటి స్వరూపాన్నే తొలగించడాన్ని నిదర్శనం స్వరూపమే శివ రాత్రి తత్వమని, ఒక్క శివరాత్రి ని శ్రద్ధగా నిర్వహిస్తే ఆ ఈశ్వరుడు పాప పుణ్యాల ఫలితంగా జీవుడు అనుభవించే వందల జన్మలలో ఒక జన్మను తగ్గిస్తాడని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఈఓ కిషన్ రావు ఉప ప్రధానార్చకుడు కే రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు అర్చకులు శ్రీకాంత్ రమేష్ సందీప్ వినయ్ శర్మ వీరభద్రయ్య గురు ప్రసాద్ సిబ్బంది రవీందర్ నారాయణరావు శ్రీధర్ అటెండర్ రాజకుమార్ బిక్షపతి ప్రముఖులు చంద్రశేఖర్ గుప్త , కంకల సమ్మయ్య కొంగొండ సమ్మయ్య ఎర్రశెట్టి ఉపేందర్, కంకల సదానందం మరియు భక్తులు పాల్గొన్నారు

# గుగులోతు యాకన్నను ఆదుకున్న ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్

-పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి.

రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో చక్రు తండాకు సంబంధించిన వ్యక్తి గుగులోతు యాకన్న ఇటీవల కాలంలో మురిపిరాల స్టేజి వద్ద బైక్ యాక్సిడెంట్ అయి కాలు విరిగిపోయిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్ ఎస్.ఆర్.ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గిరిజన బిడ్డను ఆదుకోవాలని పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వేడుకోవడం జరిగింది.తక్షణమే స్పందించిన ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి యాకన్న కుటుంబానికి నాలుగువేల ఆర్థిక సాయం అందించడం జరిగింది. గుగులోతు యాకన్న మాట్లాడుతూ నా బాధను చూసి నా కుటుంబ పరిస్థితిని చూసి ఆదుకున్న ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చక్రు తండా కు సంబంధించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ కార్యకర్తల చేతుల మీదుగా 4వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు అఖిల్, రవి,ఈశ్వర్,తండ పెద్దలు పాల్గొన్నారు.

# 7601 మంది ఒక రైతులకు 65 కోట్ల రుణమాఫీ

-వ్యవసాయ అధికారి పద్మ

భీమదేవరపల్లి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి



భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా 7601 మంది రైతులకు 65 కోట్ల 68 లక్షల రుణమాఫీ జరిగినట్లు వ్యవసాయ అధికారి పద్మ తెలిపారు. బుధవారం మండలంలోని ముల్కనూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ అధికారి పద్మ మాట్లాడుతూ 1172 మంది రైతులకు రేషన్ కార్డు లేకపోవడం చేత వారి పూర్తి వివరాలు తీసుకొని పై అధికారులకు పంపించడం జరిగిందన్నారు. 2 లక్షల పైన రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయం శిథిల అవస్థకు చేరుకోవడంతో ముల్కనూర్ లోని రైతు వేదిక కార్యాలయానికి తమ కార్యాలయాన్ని మార్చినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా రైతులకు ఎల్లప్పుడూ వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఏ ఈ ఓ లు కమలహాసన్, నాగరాజు,సాధన, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో అర్థరాత్రి భారీ చోరీ



ఇనుగుర్తి సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):



మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి భారీ దొంగతనం జరిగింది.వివరాల్లోకి వెళితే మాజీ ఎంపిటిసి రజినికుమార్ ఇంట్లో లేని సమయంలో దుండగులు అదే అదునుగా భావించి ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు.బాధితుడు తమ్మడపల్లి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో ఉన్న1,70,000 రూపాయల నగదు,నలభై వేల రూపాయల విలువ గల ఎల్ఈడి టీవీ,అర తులం బంగారం,14 తులాల వెండి,మిక్సీ గ్రైండర్,గ్యాస్ స్టవ్ లతో పాటు చిన్న చిన్న వస్తువులను దొంగిలించారని తెలిపారు.కాగా ఇంతకు ముందు కూడా అదే ఇంట్లో దొంగతనం జరగడం విశేషం.సంబంధిత ఎస్ఐ మురళీధర్ రాజ్ ను వివరణ కోరగా సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## వేములవాడలో లక్కీడ్రాలో 25కేజీ గణేష్ లడ్డు దక్కించుకున్న కనకరాజు

రఘునాథపల్లి, సెప్టెంబర్ 18( ప్రజాజ్యోతి)



రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన ఇమ్మడిశెట్టి కనకరాజు ఈ నెల 14న వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దర్శనానికి వెళ్లడం జరిగింది.అక్కడ రాజన్న దర్శనం అనంతరం బద్ది పోచమ్మ దర్శనానికి వెళ్లగా అక్కడ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద నిర్వాహకులు 50 రూపాయలకు ఒక కూపన్ చొప్పున లడ్డు కొరకు లక్కీ డ్రా ఏర్పాటు చేయగా కనకరాజు తన పేరా రెండు కూపన్లు కొనుగోలు చేయడం జరిగింది.గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆదివారం డ్రా తీయగా అందులో వినాయ కుని 25కేజీ ల లడ్డు కనకరాజు వరించింది.దింతో వేములవాడ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహ కులు ఫోన్ ద్వారా కనకరాజుకు డ్రా గెలుపొంది నట్టుగా సమా చారం అందించి మంగళవారం రోజున కనకరాజు కుటుంబానికి 25 కిలోల వినాయ కుని లడ్డును అందజే శారు.లక్కీ డ్రా ద్వారా వినాయ కుని లడ్డు దక్కదంతో కనకరాజు కుటుంబం సంతోషం వ్యక్తం చేసారు.

## సీతారాం ఏచూరి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

- కాకతీయ యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏచూరి సస్మరణ సభ




హన్మకొండ, సెప్టెంబర్18(ప్రజా జ్యోతి):

ఎస్ఎఫ్ఐ పూర్వ జాతీయ మాజీ అధ్యక్షులు సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కాకతీయ యూనివర్సిటీ లెక్చరర్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం భీమారంలోని శివాని జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సస్మరణ సభ నిర్వహించారు. అనంతరం అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సభకి ముఖ్య అతిథిగా డాక్టర్ పుల్లా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఏచూరి జీవితం విద్యార్థి దశ నుండి మొదలైంది అన్నారు. తన చిన్న వయసులోనే ఎన్నో విద్యార్థి ఉద్యమాలు చేసి దేశంలో విద్యార్థి దశలో ఉన్నప్పుడే గొప్ప పేరు తెచ్చుకున్నారన్నారు. ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో చదివి గోల్డ్ మెడల్ సాధించారు అన్నారు. విద్యార్థి ఉద్యమాల అనంతరం సిపిఎం పార్టీలోకి రావడం జరిగిందన్నారు. తన జీవితాన్ని మొత్తం సిపిఎం పార్టీకి ప్రజాసేవకే అంకితం చేశారన్నారు. ఇలాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. వారు మరణించిన వారి ఆశయాలు ఈ భారత దేశంలో ఇంకా బ్రతికే ఉన్నాయన్నారు. అయన చేసిన త్యాగాలు చాలా గొప్పవి అని కొనియాడారు. నేటితరం విద్యార్థులు యువకులు అయన ఆశయాల కోసం,కోరుకున్న ప్రజాస్వామ్యం కోసం విద్యార్థుల పేద ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు నడవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, సాయి, సందీప్, వినయ్, రాజ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలకి అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాల ప్రారంభం





-ఎమ్మెల్యే దొంతిమాధవరెడ్డి

-ప్రారంభానికిఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

-క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్ఠ ఏర్పాట్లకు ఆధికారులకు తగు ఆదేశాలు జారీ.

నర్సంపేట/ప్రజాజ్యోతి

నర్సంపేటలోని పాకాల రోడ్డు లో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి, వైద్య కళాశాలలను ప్రారంభించుటకు అన్ని ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ఎంపీ కడియం కావ్య మరియు ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్య అతిధులుగా రానున్నారని తెలిపారు. 50 మంది వైద్య విద్యార్థులకు సరిపడే విధంగా ప్రొఫెసర్లను ఇతర సిబ్బంది నియమించడం జరిగిందని, జిల్లా ఆసుపత్రికి అనుగుణంగా పరికరాలు వైద్యులను నియమించడం దాదాపు పూర్తయిందని అన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఎనిమిది నూతన కళాశాలలు వైద్యశాలలో నర్సంపేట ఆసుపత్రికి కళాశాలకు మాత్రమే అవకాశం వచ్చిందని ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పూర్తి అయినట్లు పేర్కొంటూ ఈ విజయవంతం చేయాలని అన్నారు.ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేయబోయే ఇందిరా మహిళ శక్తి కాంటీన్ ను కలెక్టర్, ఎమ్మెల్యే లు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో కలెక్టర్, ఎమ్మెల్యే లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, ఆర్డీవో కృష్ణవేణి,డీసీపీ రవీందర్, డిఎమ్అండ్ హెచ్ఓ వెంకటరమణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదనరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, డాక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు ఓ సైద్ధాంతిక ఉద్యమం





**– మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**

విశేష్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బుధవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో పర్యటించారు. తొలుత భద్రకాళి అమ్మవారి ఆలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో రఘునందన్ రావు కు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం నగరంలోని పలు వ్యాపారవేత్తలు, వైద్యులు, సంఘ పెద్దలు, మరియు ప్రముఖులను కలిసి బిజెపి పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు చేయించారు. గ్రేటర్ వరంగల్ 34వ, 35వ డివిజన్ శివనగర్, 36వ డివిజన్ చింతల్ ప్రాంతాల్లో మరియు 18వ డివిజన్ లేబర్ కాలనిలో పలువురిని కలిసి బీజేపీ సభ్యత్వ నమోదులు చేయించారు. అనంతరం మట్టేవాడ ఎస్ ఎస్ కె సమాజ్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలుకరుల సమావేశంలో మాట్లాడుతూ అమెరికా పర్యటనలో భారతదేశం, ప్రజాస్వామ్యం పట్ల, భారతదేశ ప్రజలను అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సిక్కులను ఊచకోత కోసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. రాహుల్ గాంధీ గురించి తప్పుగా మాట్లాడింది, ఆ పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులే మేము కాదని, రేవంత్ రెడ్డితో పోతే కుక్క తోక పట్టి గోదావరి ఏగినట్టు అవుతుందని అన్నారు. రాజకీయాలకు రావాలంటే కొత్త యువత భయపడుతున్నారని అన్నారు. కొత్త బిచ్చగాడు పొద్దు ఎరగడు అన్నట్టు ఉంది కౌశిక్ రెడ్డి వ్యవహారం అని, టిఆర్ఎస్ ప్రభుత్వంలో బండి సంజయ్ మరియు నాపై వరంగల్ జిల్లాలో దాడి గురించి కేటీఆర్ అప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అలాగే సభ్యత్వ నమోదు గురించి మాట్లాడుతూ గణాంకాలు, అంకెలు కాదని పూర్తి స్థాయి సైద్ధాంతిక ఉద్యమం అని పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు. సభ్యత్వం అంటే పార్టీ సభ్యుల సంఖ్యను పెంచడం మాత్రమే కాదని కాదు, దేశాన్ని బలోపేతం చేయడం కూడా అని అభివర్ణించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పవిత్ర కార్యంగా భావించాలని, వేడుకగా మార్చాలని అన్నారు. బిజెపి కార్యకర్తల మనోభావాలు దేశభక్తితో ప్రేరణ పొందాయని, భరతమాత సంక్షేమం కోసం, 140 కోట్ల మంది దేశ ప్రజల సంక్షేమం కోసం నిబద్ధమై ఉన్నామని అన్నారు. కొత్త వారిని సభ్యులుగా చేర్చుకొని వారికి ఉపకారం చేశామనే భావన కలిగించకూడదని, దేశ ప్రయోజనాల కోసం వారు ముందుకు రావడం మనకు గర్వకారణం అన్న భావన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు భాజపా నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్ మరియు నాయకులు కార్యకర్తలు భాజపా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకులు పరామర్శ





**గూడూరు సెప్టెంబరు18 (ప్రజాజ్యోతి)**

గూడూరు మండల కేంద్రంలోని చంద్రు గూడెం గ్రామంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురై మృతి చెందిన కుటుంబానికి బిఆర్ఎస్ మండల పార్టీ కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించి ఎస్ కె అజిత్ ఎస్.కె పాషా వారి కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు ఈ కుటుంబాలకు చెరో 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి. మాట్లాడుతూ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ మీకు అండగా ఉంటుందని ఆన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కాల్సాని వేణు మాధవరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ ,మండల మాజీ కో ఆప్షన్ రహీం పాషా బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్,సంపంగి రాములు, ఏదునూరి వెంకన్న,భూక్యా సురేష్ ,మాలోతు రాజారాం ,మండల కుమార్,ఎండి హైమద్ ,బొంత రాములు, దోమ వెంకన్న,లక్ష్మణ్,పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు...

## బ్యాంక్ స్ట్రీట్ గణేశునికి ప్రత్యేక పూజలు మహా అన్న ప్రసాదం



**రఘునాథపల్లి,సెప్టెంబర్ 18( ప్రజాజ్యోతి )**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని బ్యాంక్ స్ట్రీట్ ఆధ్వర్యంలో గణేష్ నికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ జిల్లా నాయకులు గాదే మహేందర్ రెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అన్నదాత కోళ్ల సాయి కుమార్ గౌడ్, బొల్లం రంజిత్, కోళ్ల రవి గౌడ్, కొన్నే సతీష్, ఆకుల మహేష్,గూడ కిరణ్ కుమార్, కందుల అనిల్ కుమార్, బొల్లం రాజీవ్, ఇమ్మడిశెట్టి శివరాం, అశోక్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి సాయి శ్రీ కుటుంబానికి దళిత సంఘాల నాయకుల ఆత్మీయ పరామర్శ



**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి:**

మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన జన్నె సాయి శ్రీ అనే ఏడేళ్ల అమ్మాయి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. కాగా బుధవారం రోజున దళిత దళిత కాంగ్రెస్ జిల్లా కన్వీనర్ ఏక్ రవీందర్ మొగుళ్లపల్లి మండల ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి రాజులు ఆత్మీయగా పరామర్శించి..చిన్నారి చిత్రపటానికి పూలమాల వేసి..ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పాప ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఆమె ఆత్మకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొచ్చు రాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ పరామర్శ

**టేకుమట్ల సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి**

న్యూస్ మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీగ్రామశాఖ అధ్యక్షులుకొసన మహేందర్ రెడ్డి తల్లి ఇటీవలమరణించగా వారికుటుంబాన్ని పరామర్శించి వారి తల్లి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆ కుటుంబానికి మనోధైర్యంచెప్పిన మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకోటగిరి సతీష్ గౌడ్.ఈ కార్యక్రమంలోమండల ఉపాధ్యక్షుడుమాధం కొమురయ్య.మండల నాయకులు.కోయల చిరంజీవి.సంగీ రవి.బండ రగోత్తం రెడ్డి.వంగనరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహణ



**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :**
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ మాసం సందర్భంగా మండలంలోని మొండ్రాయి గ్రామంలోని 1వ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ ఎండి. తహేరబి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఏఎం ఎంయూడబ్ల్యూ గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహలత, గ్రామ కార్యదర్శి మధు, ఏఎన్ఎం, ఆశ వర్కర్, అంగన్వాడి హెల్పర్ కొండమ్మ, గర్భిణీలు, తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**



ఐజెయు అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ ప్రకటించారు. హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన రమణ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. జర్నలిస్టు సంఘంలో గతంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సంయుక్త కార్యదర్శిగా, కోశాధికారిగా, నాలుగుసార్లు ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా పనిచేసారు. వివిధ పత్రికల్లో, మీడియాలో పనిచేసిన రమణ ప్రస్తుతం మన తెలంగాణ దినపత్రిక ప్రత్యేక ప్రతినిధిగా కొనసాగుతున్నారు. తనను రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం పట్ల మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, ఇతర యూనియన్ పెద్దలకు రమణ కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకుని సంఘం అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తానని పేర్కొన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ పెద్దల సహకారంతో జర్నలిస్టుల హౌసింగ్, సంక్షేమానికి పాటుపడతానని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి రాష్ట్ర కన్వీనర్ గా నియమితులైన రమణకు వివిధ సంఘాల బాధ్యులు, సీనియర్ జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు.

# మెడికవర్ హాస్పిటల్ లో దారుణం






- కాలుకు ఇన్ఫెక్షన్ సోకిందని వస్తే ప్రాణం తీశారు
- ఠాగూర్ సినిమాను తలపించేలా శవానికి వైద్యం చేశారు
- లక్షల రూపాయలు వసూలు చేసి శవాన్ని ఇచ్చారు
- మృతురాలి బంధువుల ఆరోపణ.. హాస్పిటల్ లో నిరసన

**హన్మకొండ, సెప్టెంబర్18(ప్రజా జ్యోతి):**
హనుమకొండ హంటర్ రోడ్డులో ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన మెడికవర్ హాస్పిటల్ లో దారుణం చోటుచేసుకుంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన గుడ్ల చిన్న శుషిలా (72) పది రోజుల క్రితం కాలుకు ఇన్ ఫెక్షన్ తో మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చారు. 2లక్షల 10వేలు ముందుగానే డబ్బులు వసూలు చేసి డాక్టర్లు నిర్లక్ష్యంగా వైద్యం చేయడంతో పాటు సర్జరీ చేయాలి అంటూ వృద్ధురాలి బంధువులను తొందర పెట్టి సర్జరీ చేయించుకుంటే డిస్కౌంట్ ఇస్తామని ఒప్పుకోవాలంటు కుటుంబ సభ్యులపై ఒత్తిడి తెచ్చి ఒప్పించి ఒకేసారి రెండు సర్జరీలు నిర్వహించి వారం రోజులుగా రక్తం ఎక్కిస్తూ డయాలసిస్ అనంతరం గాల్ బ్లాండర్ లో స్టోన్ బ్రేక్ చేయాలని నిర్ణయించి రక్తం బ్లీడ్ అవుతుంది రక్తం ఎక్కించాలి అంటూ హడావిడి చేసి అప్పటికి చనిపోయిన శవానికి వైద్యం చేస్తున్నట్లు ఠాగూర్ సినిమాలో సీను రిపీట్ చేసి హడావిడి చేశారని తెలిపారు. ఆఖరికి ఈసీజీ చేసి మృతి చెందినట్లు నిర్ధారించారని అన్నారు. కాలుకు ఇన్ఫెక్షన్ సోకింది అని వైద్యం కోసం వస్తే లక్షలాది రూపాయలు వసూలు చేసి నిర్లక్ష్యంగా వైద్యం చేయడంతో పాటు రెండు సర్జరీలు ఒకేసారి నిర్వహించి ప్రాణం తీశారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులంతా హాస్పటల్ లోపల తమకు న్యాయం చేయాలంటూ నిరసన తెలిపారు. ఆఖరికి ఎంతో కొంత బేరమాడి మృతురాలి కుటుంబం సభ్యుల చేతిలో పెట్టి సాగనంపారు. ఈ మధ్యకాలంలో నగరంలో ప్రవేట్ హాస్పిటల్ లలో మృతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి కార్పొరేట్ కోరలకు సామాన్యులు బలికాకుండా కాపాడాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన సతీష్ కుమార్

- అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసా



**హన్మకొండ, సెప్టెంబర్18(ప్రజా జ్యోతి):**
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు హింగే అశోక్, సూరారం గ్రామానికి చెందిన వేముల రవీందర్ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇస్తూ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైల్వే బోర్డ్ సభ్యులు యేల్తూరి స్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, యూత్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, మదన్మోహన్రావు, వేముల సమ్మయ్య, వెంకటేష్ యాదవ్, రాజేశ్వరరావు, సంపత్ రావు, ప్రహల్లాద రావు, దూలం సుధాకర్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**
నగరంలోని లక్ష్మి నగర్ సెక్టర్ లోని శివనగర్ -3 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ ఆవుల భాగ్యమ్మ ఆధ్వర్యంలో పిల్లలకు మరియు వారి తల్లులకు అదనపు ఆహారం ఏ విధంగా తీసుకోవాలో వివరించారు. టీచర్ బాగ్యమ్మ మాట్లాడుతూ పసి పిల్లల తల్లులు మంచి పరిపూర్ణమైన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# గాడ్సే వారసులు దేశాన్ని పరిపాలిస్తున్నారు








- బిజెపి నాయకులు తీవ్రవాదుల్లాగా మాట్లాడుతున్నారు
- దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీది
- రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణను ఓర్వలేకనే ఇలాంటి వాక్యాలు
- మోడీ పోద్బలంతోనే బిజెపి నాయకులు రెచ్చిపోతున్నారు
- టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్18(ప్రజా జ్యోతి):**

బిజెపి నాయకులు తీవ్రవాదులు లాగా మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై బీజేపీ నేతలు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా హనుమకొండ జిల్లా అంబేద్కర్ సెంటర్ వద్ద హనుమకొండా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గాడ్సే వారసులు దేశాన్ని పరిపాలిస్తున్నారు.రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, ప్రజాస్వామ్యాన్ని లెక్కచేయకుండా బీజేపీ కేంద్ర మంత్రి,ఎమ్మెల్యే లు ప్రధాన మంత్రి మోడీ, హోమ్ మంత్రి అమిత్ షా కనుసన్నల్లో గాడ్సే విధానాలను అనుసరిస్తున్నారు అన్నారు.తీవ్రవాదులలాగా బీజేపీ నేతలు మాట్లాడుతుంటే ప్రధాని, హోమ్ మంత్రి చోద్యం చూస్తున్నారు అన్నారు. రాహుల్ గాంధీ ఆషామాషీ వ్యక్తి కాదు, దేశ ప్రజలు ఒక ప్రధానమంత్రి కావాలని చూస్తున్న నేతను పట్టుకుని నాలుక కోస్తా, టెర్రరిస్ట్ గా సంభోదిస్తే సహించేది లేదు అని హెచ్చరించారు.ఆనాడు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వాళ్ళ సొంత ప్రయోజనాల కోసం కానీ,పార్టీ ప్రయోనాల కోసం కానీ మరణించలేదు.దేశ ప్రయోజనాల దృష్ట్యా,దేశ భద్రత దృష్ట్యా, దేశంలో తీవ్రవాదం రూపు మాపాలనే చర్యలో త్రివ్రవాదుల చేతులో హత్యకాబడినారు అన్నారు.ఆనాడు ఈ దేశానికే ఒక సంపన్న కుటుంబంగా ఉండి దేశం కోసం ప్రాణత్యాగలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీ ది.అగర్బ శ్రీమతుడిగా ఉండికూడా దేశ స్వతంత్ర పోరాటంలో దేశంలో ఎవరులేని విధంగా 16ఏళ్ళు దేశంకోసం జైలు జీవితం గడిపారు.మోడీ ఏ రోజైన దేశంకోసం జైలుకు వెళ్లిన దాఖలాలు ఉన్నాయా, కనీసం నీ ఇంట్లో కుక్క అయిన ప్రాణత్యాగం చేసిందా అన్నారు.ఇలాంటి నేతలు చరిత్రను మరిపించే చర్యలు చేస్తున్నారు.దేశంలో రాహుల్ కి వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక బీజేపీ పార్టీ చేస్తున్న కుట్రలు భాగమే అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా గాంధీని అవమానించడంతో పాటు రాహుల్ గాంధీని ఇందిరాగాంధీ కి పట్టిన గతి పడుతుంది అని హెచ్చరించడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తుందని అన్నారు. బిజెపి ఎంపీలు ఉగ్రవాదుల్లాగా మాట్లాడుతుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా లో ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బిజెపి నాయకుల వ్యాఖ్యల పై టిఆర్ఎస్ స్టాండ్ ఏంటో తెలుపాలని అన్నారు. ఇప్పటికైనా బిజెపి ఎంపీలు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసి కులాలు మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ప్రయోజనం పొందాలని చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ,మేయర్ గుండు సుధారాణి ,పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య , ఎమ్మెల్యే లు రేవూరి ప్రకాష్ రెడ్డి , కె.ఆర్ నాగరాజు ,గండ్ర సత్యనారాయణ రావు , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య , ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు రహీమునిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ఆహారాన్ని తీసుకోవాలి

- తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి .

-చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం.

-ప్రిన్సిపాల్ దామెర అనిత.



**ఆత్మకూర్, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి.**

చదువుకుంటున్న విద్యార్థులు మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ఆహారాన్ని తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలం పెద్దాపురం జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ దామెర అనిత అధ్యక్షతన పోషణ అభియాన్ పథకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు పెరిగే వయసులో ఉన్నవారికి పౌష్టికాహారాన్ని అందించడం వల్లనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. అప్పుడే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినడంతో పాటు చదువుల్లో రాణిస్తారు అన్నారు. పిల్లలకు సమతుల్య ఆహారం అందించడం వల్ల ఎదుగుదల చురుకుతనము ఉంటుందన్నారు. మండలంలోని అంగన్వాడీ టీచర్లు తీసుకువచ్చిన రకరకాల పిండి వంటలను, విద్యార్థులకు అందించారు. నిత్యజీవితంలో చిరుధాన్యాలతో చేసుకున్న వంటలను స్వీకరిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్పందన, అంగన్వాడి సూపర్వైజర్లు నస్రిమా, పద్మావతి, ఉమెన్ కోఆర్డినేటర్ కళ్యాణి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

-ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు .



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి.**

స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాలలో బాగంగా మండల పరిధిలోని మల్లక్క పేట ప్రాథమిక పాఠశాలలో విధ్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా లేక పోవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది అనేక రకాల రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలై డబ్బులు ఖర్చు పెట్టి కూడా ఎంతో మంది చనిపోతున్నారని, చిన్నప్పటి నుండే పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి సుమలత తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పి పాఠశాలకు సౌండ్ సిస్టం బహూకరణ



కొత్తగూడ సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి )

ఎదుళ్లపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల పదోన్నతులు, బదిలీలో వెళ్లిన ఉపాధ్యాయులు డబ్బగట్ల శ్రీదేవి( హెచ్. ఎం ) మల్కం వీరస్వామి, మద్దెల సూరయ్య, ఈసాల లక్ష్మయ్య, శ్రీలత, మేడ సుజాతలు పన్నెండు వేల రూపాయల విలువ గల సౌండ్ సిస్టం పాఠశాలకు ప్రధానం చేశారు. అలాగే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థి అనుముల ఎలెందర్ కు స్టడీ మెటీరియల్ ఉపాధ్యాయుడు ఈసాల లక్ష్మయ్య గారు అందజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే సేవా దృక్పథం కలిగిన సదరు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చిరుసత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం యం. డి. మస్తాన్, ధనుసరి అంజయ్య, బత్తిని వెంకటేశ్వర్లు, నాంపల్లి.కృష్ణ మోహన్, గట్టు వేణు, ఇర్ప ఎలెంద్ర, పెనక రామస్వామి పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుక



ఇనుగుర్తి సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముస్లిం సోదరులు,మహిళలు ఖవాలీ మరియు నాథ్ పాటలతో భక్తి శ్రద్ధల నడుమ ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఈ నెల 16న జరుపుకోవాల్సిన మిలాద్ ఉన్ నబి ఉత్సవాలను వినాయకుడి నిమజ్జనం కార్యక్రమాలు ఉండడంతో వాటికి ఇలాంటి ఇబ్బందులు కలగవద్దనే ఉద్దేశంతో బుధవారం నిర్వహించామని అన్నారు.అనంతరం షేక్ మహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో,సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.మహమ్మద్ ప్రవక్త జన్మదినం,మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకొని ప్రార్థనలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలోనబీ,రహీమ్,యాకూబ్వాహెద్,కరిముల్ల,జుల్ఫఖార్,వజీర్ ,ఇమామ్,జలీల్,పాషా,సలీమ్ మరియు ముస్లిం సోదరులు,మహిళలు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీలలో ఓటర్ల జాబితా ప్రచురణ







-రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం.

-అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి.

హనుమకొండ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీల వార్డుల వారిగా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామపంచాయతీల ఓటర్ల జాబితా, అభ్యంతరాల స్వీకరణ, తుది ఓటర్ల జాబితా రూపకల్పన పై జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారు గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ నోటిఫికేషన్ జారీ చేసిన క్రమంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం మండల స్థాయిలో కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏవైన అభ్యంతరాలు ఉంటే తెలియ జేయవచ్చన్నారు. ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల నోటిఫికేషన్, ప్రచురణ, అభ్యంతరముల స్వీకరణ విషయమై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు హనుమకొండ, పరకాల ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 210 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 1986 వార్డులు ఉన్నాయన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీల వారీగా మొత్తం ఓటర్లు 365828 ఉన్నారన్నారు. గ్రామపంచాయతీ ఓటర్ల తుది జాబితా ఈనెల 28వ తేదీన ప్రచురణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డిఎల్పిఓలు గంగా భవాని, షర్ఫుద్దీన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్యాంసుందర్, నిశాంత్, రజినీకాంత్, ఎండి. నేహాల్, ప్రవీణ్ కుమార్, మణి, లక్ష్మణ్, రవి, సయ్యద్ ఫైజుల్ల, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘర్షణలో గాయపడిన వారిపై కేసులు నమోదు చేయడం ఏంటి

- చట్టం అధికార పార్టీకి చుట్టమా
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్18(ప్రజా జ్యోతి):

చట్టం అధికార పార్టీకి చుట్టమా ఘర్షణలో గాయపడిన వారిపై కేసులు నమోదు చేయడం ఏంటి అని భూపాల్ పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. బుధవారంహనుమకొండ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ కలిసి,ఊరంతా ఏకం అయ్యి ఎంతో సంతోషంగా సోమవారం రాత్రి గణేష్ శోభా యాత్ర నిర్వహిస్తున్న తరుణంలో చోటుచేసుకున్న ఘర్షణలో గాయపడిన వారిపై, కొట్టిన వారిపై కేసులు నమోదు చేసి వారిని మీ ఇద్దరిపై కేసు అయింది,కాబట్టి కాంప్రమైజ్ అవండి అంటూ పోలీస్ అధికారులు చేసిన ఉచిత సలహాలు చట్టం పోలీసు అధికారులపై ప్రజలకు నమ్మకం లేకుండా చేస్తున్నాయి అన్నారు. న్యాయం చేయాల్సిన పోలీసులు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పనిచేయడం చాలా దౌర్భాగ్యం.మొన్నటికి మొన్న బిఆర్ఎస్ ఎంపిపి పై తప్పుడు కేసులు పెట్టి జైలు పంపించారు,దీనిపై హైకోర్టు ఆశ్రయించడం జరిగింది.చట్టం అధికార పార్టీకి చుట్టంలా పనిచేస్తుంది.కింది స్థాయి అధికారులు తప్పు చేస్తే పై స్థాయి అధికారులు తప్పును సరిచేయాల్సింది పోయి పైస్థాయి నుండి కింది స్థాయి వరకు ఒక్కటే విధంగా పని చేస్తూ ఉన్నారని అన్నారు.అధికారం అనేది ఎవరికి శాశ్వతం కాదు కానీ న్యాయం పక్షాన పని చేయాల్సిన పోలీసులు అన్యాయంగా కేసులు పెట్టడం సరికాదు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ,రాష్ట్ర డీజీపీ కోరేది ఒక్కటే ఈ సంఘటన పై ఒక్క ప్రత్యేక అధికారిని నియమించి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి తప్పు చేసిన వారిని తప్పుడు కేసులు పెట్టిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని మీడియా ద్వారా పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్న అన్నారు. ఈ సమాజంలో న్యాయం జరగకపోతే నిరసన తెలిపే అవకాశం ఉంది.పోలీసులకు వ్యతిరేకంగా ఇప్పటి వరకు తమ అవకాశాన్ని ఉపయోగించుకోలేదు. అయిన అది మంచి పద్ధతి కాదు, అంతదూరం తీసుకురావద్దు అని అన్నారు. కార్యకర్తలపై పెట్టిన కేసులను వెంటనే తీసివేయాలని కోరుతున్నా అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి లక్ష్మా రెడ్డి,పోతు రమణా రెడ్డి,కర్ర ఆదిరెడ్డి,అరికెల ప్రసాద్, మల్లయ్య,దూలం నాగరాజు, మదాసీ సతీష్, మునుకుంట్ల రవి,కొసరి రాజు వినుకొండ సురేందర్ చారీ, మోరే మహిందర్ తదితరులు పాల్గొన్నారు.